# భక్తి!

మాపూరు విజయలక్ష్మి



గాఢనిద్రలో వున్న మాధవరావు ఎవరో తట్టిలేపినట్టు దిగ్గున లేచి కూర్చున్నాడు. ఎక్కడి నుంచో ఓ పాతిక, ముప్పై కంఠాలు మూకుమ్మడిగా భోరుమని ఏడవడం వినిపించింది.

అదిగో – అవే మాధవరావు నిద్రాభంగానికి కారణం. గాఢ నిద్రలో నుంచి హఠాత్తుగా మెలకువ రావడంతో ఒక్క క్షణం తనెక్కడున్నాడో అర్థం కాలేదు. పరిసరాలన్నీ కొత్తగా కనిపించాయి. వాస్తవంలోకి రావడానికి కొన్ని నిముషాలు పట్టిందతనికి.

ఈ రోజు మధ్యాహ్నమే ఆఫీసు పనిమీద వైజాగ్ వచ్చి తన చిరకాల మిత్రుడు శివరావు ఇంట్లో దిగాడు. కొన్ని సంవత్సరాల తర్వాత చూసిన స్నేహితుడ్ని ఆనందంగా, ఆప్యాయంగా ఆహ్వానించి తన స్నేహ ధర్మాన్ని నిలబెట్టుకున్నాడు శివరావు. వాడి భార్య రాజమండ్రిలో వుంటున్న కొడుకు దగ్గరకు వెళ్ళడంతో ఇల్లంతా తమ రాజ్యమయింది.

"లేచావా మాధవా! బాగా నిద్రపట్టిందా? ఇదిగో టీ తీసుకో" అంటూ కప్పు చేతికిచ్చాడు.

టీ సిప్ చేస్తూ అడిగాడు మాధవరావు – "శివా! చుట్టు ప్రక్కల ఎవరికైనా జబ్బుగా వుందా?"

శివరావుకి అతనా ప్రశ్న ఎందుకడిగాడో అర్థమయి ఏదో అద్భుతమైన జోక్ విన్నట్టుగా పగలబడి బిగ్గరగా నవ్వసాగాడు. పదీ పదీ నవ్వాడు. అలా నవ్వుతూనే వున్నాడు.

చివరికి ఎలాగైతేనేం నవ్వాపుకొని చెప్పాడు శివరావు –"ఒరే మాధవా! ఆ విలాపాలకు కారణం నువ్వనుకుంటున్నది కాదు.వాళ్ళంతా అవతార్ భగవాన్ భక్తులు. పాటలతోను, డాన్స్ లతోను భజనలు చేసిం తర్వాత ఇలా గొంతెత్తి బిగ్గరగా రోదిస్తే భగవాన్ వారి ముందు సాక్షాత్కరించి మాట్లాడతాడట. వారికి కావలసిన సలహాలనిచ్చి ఆదుకుంటాడట. మరి ఇప్పటి కెన్నిసార్లు ప్రత్యక్షమయ్యాడో తెలీదు గానీ వాళ్ళు మాత్రం ప్రతివారం నువ్వు వింటున్న ఈ కార్యక్రమంలో మునిగి తేలుతారు"

** ** **

మర్నాడు స్నేహితుడ్ని ఊరంతా తిప్పి మత సామరస్యానికి ప్రతీకగా ఒకే కొండపై మూడు వైపులా ఠీవిగా నిలచిన హిందూ, ముస్లిం, క్రైస్తవ దేవాలయాలన్యాసాయంత్రం అయేసరికి ఎత్తైన కొండ మీద త్రిచూర్ణంతో, శంఖుచక్రాలతో మరో తిరుమలలా భాసిల్లే కైలాసగిరి, ఉడాపార్క్, బీచ్ ఇలా చూడాల్సిన ప్రదేశాలన్నీ చూపించి పనిలో పనిగా అవతార్ భగవాన్ ఆశ్రమానికి కూడా తీసుకు వెళ్ళాడు శివరావు. ఇద్దరూ వెళ్ళి భక్త బృందంలో చోటు చేసుకొని కూర్చున్నారు.

వేదిక మీద కుడివైపుగా భగవాన్ నిలువెత్తు చిత్రపటం పుష్పమాలాలంకృతమై వుంది.

ఈగ—ఈత

రెస్టారెంట్‌లోకి వచ్చినప్పట్నుంచీ ఆ కస్టమర్‌కి పాపం అన్నీ చేదు అనుభవాలే. గది కంపు కొడుతోంది; పరిసరాలు శుభ్రంగా లేవు; బల్ల జిడ్డోడుతోంది; టీ అడిగితే లేదు కాఫీ మాత్రమే వుంది అన్నారు; అదీ ఆర్డరిచ్చిన అరగంట వరకు పత్తా లేదు. ఇవన్నీ బాహాటంగా గొణుగుతూనే వున్నాడతను. చిట్టచివరికి సర్వర్ తెచ్చిన చల్లబడిన కాఫీలో ఈగ కదలాడడం కనిపించి అరికాలిమంట నెత్తి కెక్కి అరిచాడు—

"ఈ ఈగేం చేస్తోంది ఇందులో..."

అప్పటికే ఇతనిది ఉత్తి నస అని చిరాకుపడుతున్న వెయిటర్ జవాబు: "ఈత నేర్చుకుంటోంది!"




ఆశ్రమ నిర్వాహకుడు కమ్ భగవాన్ శిష్యుడూ అయిన ఒక నలభై ఏళ్ళ వ్యక్తి ఏకధాటిగా ఉద్వేగంగా భగవాన్ మహిమలను ఎవరెవరికి ఏయే విధాలుగా ప్రత్యక్షమయింది, ఎలాంటి సహాయాలు చేసింది, తారీకులు, గంటలు, నిముషాలతో సహా ఉదహరించి చెప్తున్నాడు. అతని పేరు జోగారావట. అతడు ప్రతిరోజూ భగవాన్‌తో మాట్లాడుతూనే వుంటాడట. తను ఏ మాత్రం కలత చెందినా భగవాన్ వచ్చి ఓదార్చి వెళతాడట — ఇవి అతడి గురించి అతడే చెప్పుకున్న మాటలు.

ఏ విధమైన స్థిరచరాస్తులు లేని ఆ చిరుద్యోగి భగవాన్ సేవలోకి వచ్చిన తరువాత లక్షలార్జించాడని — అయితే అవి ఎలా సంపాదించాడో మాత్రం అడగవద్దన్నది శివరావు వ్యంగ్యపూరిత వ్యాఖ్య.

జోగారావు ప్రసంగానంతరం వేదిక మీదకు ఒక్కొక్కరే వచ్చి తమ తమ అనుభవాలు చెప్పసాగారు. చివరిగా మళ్ళీ సదరు జోగారావు వచ్చి భజన కార్యక్రమం మొదలు పెట్టారు. రాను రాను భజన జోరందుకుంది. భక్తులందరూ విపరీతమైన తన్మయత్వంతో (?) చప్పట్లు కొడుతూ ఊగిపోతున్నారు. హఠాత్తుగా చేతులు పైకెత్తి ఊపుతూ డేన్స్ చేస్తున్నట్టుగా ఎగరసాగాడు జోగారావు. అంతే.. అంత వరకు ఉద్రేకాన్ని అదుపు చేసుకుంటూ కూర్చున్న శిష్యగణం విజృంభించి ఎగరడం మొదలు పెట్టారు. లయబద్ధంగా చప్పట్లు కొడుతూ అడుగులు కదపసాగారు.

'ఒక రకమైన ఉన్మాదంతో (భక్తులు క్షమించాలి) ఊగిపోతున్న వారిలో భక్తిభావం కంటే — "నీ కంటే నేనే అడుగులు బాగా కదుపుతున్నానా? నా కంటే నువ్వు బాగా చప్పట్లు కొడుతున్నావా!' అన్న పోటీయే ఎక్కువగా కనిపించిందతనికి. ఆ ఉత్సాహంతో కొందరు పగలబడి నవ్వడం కూడా కనిపించింది. ఇదంతా చూస్తుంటే ఒకప్పుడు మంచి ఉద్దేశంతో కృష్ణతత్వాన్ని ప్రచారం చేస్తూ వెలిసి రానురాను విచ్చల విడితనానికి ప్రతీకగా నిలిచిన హరేరామ హరేకృష్ణ ఉద్యమం అప్రయత్నంగానే జ్ఞాపకం వచ్చింది మాధవరావుకి.

భజన కార్యక్రమం ముగిసినట్టుంది. జోగారావు చెప్తున్నాడు —"భక్తులారా! భగవాన్ మనకి ప్రత్యక్షం కావాలంటే మనం ఎలుగెత్తి పిలవాలి. రోదనలతో కొలవాలి. మనం ఎంతగా రోదిస్తే అంత త్వరగా భగవాన్ దర్శనం కలుగుతుంది. మీ అందరికీ ఇప్పుడే ఈ రోజే భగవాన్ ఏదో రూపంలో ప్రత్యక్షమయి మీ అందరితో మాట్లాడతాడు. ఇందులో సందేహం లేదు" అలా చెప్తూనే ఓ పాట మొదలుపెట్టాడు. అది నెమ్మదిగా రోదనలోకి దిగింది. కొంత సేపటకి దాదాపు ఏభై, అరవై మంది వరకు వున్న శిష్య బృందం ఏడుపులతో మార్మోగి పోయింది ఆ ప్రదేశమంతా.

తిరిగి వస్తున్నప్పుడు కొత్తగా ఆశ్రమానికి వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొన్న కొందరి మాటలు వినడం తటస్థించింది మాధవరావుకి.

"ఏమిటో! వాళ్ళేదో భగవంతుణ్ని చూపిస్తాం అంటే ముఖ్యమైన పని వాయిదా వేసుకొని వచ్చి ఇంత సేపూ కూర్చున్నాను. ఏ దేవుడూ కనిపించలేదు" నిరసనగా అంటున్నాడో భక్తుడు.

"సరే లెండి! మీరింకా నయమే. నేనయితే మెంబర్‌షిప్ కోసం వీళ్ళకు కట్టాల్సిన రెండు వందల రూపాయిలు అప్పుచేసి మరీ తెచ్చాను" అని వాపోయాడు మరో భక్తుడు. ఇలా రకరకాల వ్యాఖ్యానాలు వినిపించాయి.

వింటున్న మాధవరావుకి వీళ్ళ అజ్ఞానానికి నవ్వుకోవాలో, విచారించాలో అర్థం కాలేదు. భగవంతుడెంత చవకయిపోయాడు! రెండు వందలు కేవలం రెండు వందల రూపాయిలు ఖర్చు పెట్టగలిగితే భగవంతుణ్ని చూడడమే కాకుండా మాట్లాడొచ్చట. మరి అలాటప్పుడు ఏళ్ళకు ఏళ్ళు తపస్సులు చేసి భగవంతుని కోసం పరితపించే భక్తులు, యోగులు, మునులు వీరి సాధనంతా ఎందుకు? వృధాయేనా? ! ఈ పాఠకులంతా వీళ్ళపాటి తెలివితేటలు లేని అసమర్థులా?

ఇంటికి వచ్చి భోజనాధికాలు కానిచ్చి పడకపై వాలాడు. కాని ఇందాకటి కార్యక్రమంపై వచ్చిన అనుమానాలు వదలనంటున్నాయి మాధవరావును. దేవుని పేరుతో ఎందుకిలా ప్రవర్తిస్తారు వీళ్ళు? వెర్రితలలు వేస్తున్న వీరి భక్తికి గమ్యం ఏమిటి?

నిజానికి మాధవరావు భక్తి పాలు కాస్త ఎక్కువ వున్నవాడే అయితే, తను చూసిన వికృత చేష్టలను జీర్ణం చేసుకోలేకపోతోంది తని మనసు. భగవంతుని ఆవేదనతో, ఆర్తితో పిలవాలన్నది నిజమే.. అయితే దానర్థం ఇదా? గొంతు చించుకొని వికృతాలాపనలు చెయ్యడమా?!

పరమాత్మను కొలిచేటప్పుడు తాదాత్మ్యంతో ఇహలోకాల్ని మరిచి ప్రార్థించాలని చెప్తారు పెద్దలు — దానర్థం ఇలా పిచ్చి గంతులు వెయ్యమనా? భగవంతుడు భక్త సులభుడన్నది యదార్థమే — అంత మాత్రాన కేవలం కొన్ని నిముషాలు, లేక కొన్ని గంటల పాటు కర్ణకఠోరమైన ఏడుపులతో ప్రార్థించేస్తే అతడిని దర్శించగలుగుతామా? ఇలా సమాధానాల్లేని ప్రశ్నలెన్నో కదలసాగాయి మాధవరావు మదిలో. ఆ రాత్రంతా కలత నిద్రతోనే గడి

ఊచలు
లెక్క పెట్టండి...

కోప్పడకండి... కటకటాల ఊచలు కాదులెండి. సైకిల్ చక్రాలకు ఊచలెన్ని వుంటాయో మీరెపుడైనా ఆలోచించారా? ముందు చక్రానికి 32, వెనక చక్రానికి 40 స్పోక్స్ వుంటాయండోయ్.

—'సశ్రీ'

చిపోయింది.

వచ్చిన పని అయిపోవడంతో ఆ మర్నాడే స్నేహితుని దగ్గర సెలవు తీసుకొని సొంత గూటికి చేరుకున్నాడు మాధవరావు. తను లేనప్పుడు తనకొచ్చిన పోస్ట్ చూసుకుంటూ వుండగా ఉత్తరాల మధ్య నుండి ఓ కార్డ్ బయటపడింది. అందులోని సారాంశం ఇలా వుంది – ఫలానా దేవత చాలా మహిమగల తల్లి. ఆమెను పూజించిన వారందరూ ఏదో విధంగా లాభం పొందారు. ఫలానా వ్యక్తి ఆమె మహిమలను చాటి ఉద్యోగం సంపాదించాడు. మరో వ్యక్తి ఈ దేవతను ప్రార్థించి లాటరీలో లక్ష రూపాయిలు పొందాడు. అందువలన మీరు కూడా ఈ దేవత మహిమను ఈ కార్డులో వున్న ప్రకారం వంద కాపీలు రాసి పంచండి.

అజ్ఞానంతో, అహంకారంతో ఈ విధంగా చెయ్యని ఒక వ్యక్తి ఏక్సిడెంట్‌కు గురై కాలును పోగొట్టుకున్నాడు. మరో మనిషి వ్యాపారంలో తీవ్ర నష్టానికి గురయ్యాడు. కాబట్టి మీరు తప్పకుండా వంద కార్డులు రాసి అందరికీ పంచండి.

ఇట్లు
ఓ భక్తుడు

ఓ నెల రోజుల క్రితం సరిగ్గా ఇలాంటి ఉత్తరాన్నే చదివిన తన భార్య చచ్చీ చెడీ చేతులు నొప్పెట్టేలా మళ్ళీ వంద కార్డులు రాస్తూ తనకు అలాంటి ఉత్తరం రాసిన వ్యక్తిని తిట్టిన తిట్టు తిట్టకుండా తిట్టిన వైనం గుర్తొచ్చింది అతనికి.

మాధవరావు మనసు మళ్ళీ ఆలోచనలో పడింది. ఏమిటీ అజ్ఞానం!దేవతల మహిమలను వర్ణిస్తూ, ప్రచారం చేసినంత మాత్రానే లాభాలు పొందుతారా? అసలు దేవుని విషయంలో ఈ లాభనష్టాల బేరీజు లేంటి!? అయినా ఇలా బెదిరించి ఎంత మందిని భక్తులుగా మార్చగలరు? తన భార్యలాంటి వాళ్ళు ఉత్తరాలు రాసినా తద్వారా వచ్చే పుణ్యం మాటెలా వున్నా, తనకా పరిస్థితి కల్పించిన వాడిని దూషించడం వలన మరింత పాపం మూట కట్టుకోవడం జరగదా?

మాధవరావు చేతిలో కార్డు చూసి "ఎక్కడిదండీ ఆ ఉత్తరం?" అంటూ వచ్చింది అతని భార్య.

భార్య ప్రశ్నతో ఆలోచనల నుండి బయట పడిన అతడు "ఆ... ఎవరో భక్త శిఖామణి. ఫలానా దేవతను గురించి ప్రచారం చేస్తూ, రాసాడు" అని చెప్పాడు.

ఈ సమాధానంతో ఉలిక్కిపడ్డ ఆమె "ఉత్తరం చదివారా ఏమిటి ఖర్మ! చదవకండి!దేవుడి సామానులు వేసే సంచీలో పడేయండి. గంగలో కలిపేద్దాం" కంగారుగా అంది. ఆవిడకు ఇలాంటి నమ్మకాలు చాలా ఎక్కువ. అసలే వంద ఉత్తరాలు ఏకధాటిగా రాసిన అనుభవమేమో – ఆ కష్టాన్నింకా మరిచిపోలేదావిడ. అందుకే ఆ కంగారు.

"ఛ! ఊరుకో. నీలాంటి మూర్ఖ శిఖామణులు వుండబట్టే ఈ భక్తాగ్రగణ్యులు ఇలాంటి ఉత్తరాలకు ప్రాణం పోస్తున్నారు" చిరాగ్గా అన్నాడతను.

"సరేలెండి. మీకు ప్రతీదీ మూర్ఖత్వం లాగా కనబడుతుంది. అయినా మీరు నా మాట ఏది విన్నారు గనక ఇది వినడానికి" సణుక్కుంటూ వెళ్ళిపోయిందావిడ.

సరిగ్గా అప్పుడే లోపలకు ప్రవేశించింది పని మనిషి మాలక్ష్మి చేతిలో పోస్ట్‌కార్డ్‌తో.

ఆమె చేతిలో కార్డ్ చూడగానే ఆమె ఎందుకొచ్చిందో అర్థమయింది మాధవరావుకు. చదువురాని మాలక్ష్మి దూర ప్రాంతంలో వుంటున్న కొడుక్కి అప్పుడప్పుడూ తన చేతే ఉత్తరాలు రాయించుకుంటుంది. ఒక పద్ధతి లేకుండా ఆమె చెప్పే మాటల్ని వాక్యాలుగా కూర్చి రాసే ఓపిక లేక ఆమెకు ఉత్తరాలు రాసి పెట్టడానికి ఎవరూ ముందుకు రారు సాధారణంగా.

"అయ్యగారూ జాబు రాసి పెట్టరూ.." కార్డు తన కందిస్తూ అడిగింది మాలక్ష్మి

ఇంతలో లోపల్నించి భార్య కేక వినిపించింది "భోజనానికి రండంటూ.

"అయ్యగారూ నాలుగు రోజుల్నుంచీ జాబు రాయమని అమ్మగార్ని అడుగుతున్నాను కాని అమ్మగారికి రాయడానికి కుదరడం లేదు. నా కొడుక్కి అర్జంటుగా కబురు చెప్పాల. మీరైనా రాసి పెట్టండయ్యా" అంది మాలక్ష్మి.

ఈమె మాటలు విని బయటకు వచ్చిన మాధవరావు భార్య "ఊ.. వచ్చావా తల్లీ! నీ సోది మొదలు పెట్టావంటే ఇక ఈ రోజుకి తరగదు గానీ.. రేపు రాస్తార్లే.." అంది విసుగ్గా.

దీనంగా చూసింది మాలక్ష్మి అతనివైపు.

"పోనీ ఉత్తరం రాసింతరువాత భోజనం చేస్తాలే" భార్యకు చెప్పి రాయడానికి ఉద్యుక్తుడయి మాలక్ష్మివైపు తిరిగాడు విషయం చెప్పమన్నట్టు.

మూతి ముప్పై వంకర్లు తిప్పతూ లోనికెళ్ళింది అతని భార్య.

వ్రాయడం పూర్తిచేసి మాలక్ష్మిని పంపి భోజనానికి లేచాడు మాధవరావు.

""పరోపకారాలు పూర్తయ్యాయా?" వడ్డిస్తూ అడుగుతున్న భార్యను వింతగా చూసాడు. దాదాపు బెదిరింపు లేఖతో సమానమైన దానికి ప్రతిగా వంద ఉత్తరాలు ఏకబిగిన రాసిన ఈమె సాటి మనిషి అవసరార్థం ఒక చిన్న కార్డు ముక్క రాయమంటే వ్రాయలేదు సరికదా వ్రాసిన తనపై ఇలా విసుక్కుంటోంది! దీర్ఘంగా నిట్టూరుస్తూ భోజనానికి ఉపక్రమించాడు మాధవరావు.

## రాంగోపాలవర్మ శిష్యులు



'శివ' తొలి చిత్రంతోనే సంచలన దర్శకుడిగా పెక్కు పేరు ప్రఖ్యాతులు సాధించిన 'వర్మ' స్కూల్ ద్వారా ఇప్పటివరకు 'శివనాగేశ్వరరావు, కృష్ణవంశీ, సునీల్‌వర్మ, పలు నూతన దర్శకుల చిత్రాలు రావడం మనందరికీ విదితమే...

అలాగే ఇప్పుడు 'వర్మ'గారి స్కూల్ ద్వారా మరో నూతన దర్శకుడైన 'రమణ' ఒక చిత్రానికి డైరెక్షన్ చేయనున్నాడు.

చిత్ర విచిత్రమేమిటంటే 'రమణ' చిత్రంలోని 'హీరో' కూడా జె.డి. చక్రవర్తినే.

– శ్రీలేఖ

## ఆయనకూ అదే జబ్బు

"ఆదేమిటి డాక్టర్! మతిమరుపు రోగానికి ఇప్పుడే కదండీ ఇంజక్షన్ చేశారు. మళ్ళీ ఇంజక్షన్ ఎందుకు చేస్తున్నారు?" అనడిగాడు పేషెంట్.

"ఇంతకుముందు ఇంజక్షన్ చేసినప్పుడు సిరంజిలో మందు ఎక్కించడం మర్చిపోయాను."

–కాట్రగడ్డ